క్లుప్తంగా

సమాజ అభివృద్ధికి సీఐటీయూ కృషి



మాట్లాడుతున్న భిక్షపతి

జ్యోతినగర్: సమాజాభివృద్ధికి సీఐటీయూ కృషి చేస్తుందని జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.భిక్షపతి అన్నారు. గురువారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని యూనియన్ కార్యాలయంలో సామాజిక సమస్యలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. కార్మికులు తమ వేతనాలు, హక్కుల కోసం పోరాడటంతో పాటు నేటి సమాజంలోని సామాజిక సమస్యలైన ఆర్థిక అసమానతలు, కుల వివక్ష, అంటరానితనం, మహిళల పట్ల వివక్ష, మూఢనమ్మకాలు, నివాస ప్రాంతాలలోని తాగునీరు డ్రైనేజీ వ్యవస్థ, విద్య, వైద్యం వంటి అంశాలపై కేంద్రీకరించి పనిచేయాలని కోరారు. సీఐటీయూ ఎన్టీపీసీ రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో రామాచారి, ఏరియా కో కన్వీనర్ తుంగ పిండి మల్లేశ్, నాయకులు భూమయ్య, రవీందర్, శ్రీనివాసరెడ్డి, కనకయ్య, మహిపాల్‌రెడ్డి, ముత్తునూరి సంపత్, జి.భిక్షపతి, కృష్ణారెడ్డి, జయకృష్ణ, అజయ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న లోకోపైలట్లు

రామగుండం: కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉద్యోగానికి దూరంగా ఉన్న లోకోపైలట్ సీహెచ్.శ్రీకాంత్‌రెడ్డికి సహ లోకోపైలట్లు గురువారం రూ.30వేలు అందజేశారు. కార్యక్రమంలో లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ రామగుండం బ్రాంచి కార్యదర్శి సీహెచ్.రవి, గోక వినోద్, దాసరి కిరణ్, కుమార్, జగన్, కరుణాకర్, వేణు, మాతంగి దినేశ్ ఉన్నారు.

ఈజీఎస్ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న ఏపీడీ సత్యనారాయణ

జూలపల్లి: ఉపాధిహామీ పనుల్లో వేగం పెంచేందుకు రోజువారీ కూలీల సంఖ్యను పెంచాలని, నమోదు చేసుకున్న వారందరూ పనులకు రావాలని ఏపీడీ సత్యనారాయణ సూచించారు. మండలంలోని బాలరాజుపల్లెలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వస్తున్న కూలీ డబ్బులు గురించి తెలుసుకుని, ఉదయం వేళల్లో మాత్రమే పనులు చేయాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. కూలీల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఏపీవో సదానందం, టీఏ శ్రీకర్, ఎఫ్ఏ, మేట్లు ఉన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ మైనార్టీ ఇన్‌చార్జిగా అలీ

సుల్తానాబాద్: పెద్దపల్లి పార్లమెంట్ మైనార్టీ సెల్ ఇన్‌చార్జిగా షేక్ అక్బర్ అలీని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ అధ్యక్షుడు ఇమ్రాన్ ప్రతాప్ నియామకం చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన అక్బర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు మైనార్టీల మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. నియామకానికి సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు డీసీసీ ప్రెసిడెంట్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



కళా ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

ఎలిగేడు: ఓటు కలిగిన ప్రతి పౌరుడు నిర్భయంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కళాజాత ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని ముప్పిరితోటలో గురువారం సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాత ప్రజలను ఆకట్టుకుంది. కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్‌గౌడ్, కొండ్ర వెంకన్న, సలేంద్ర రాజన్న, జిన్నా రమ, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక పాల్గొన్నారు.

కాలువల్లో పూడికతీత షురూ

- వరద నీరు నిల్వకుండా ముందస్తు చర్యలు
- వర్షాలు ప్రారంభమయ్యేలోపు పనులు పూర్తి చేయాలి
- అధికారులను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



ప్రత్యేక యంత్రంతో పూడికతీత పనులు చేస్తున్న సిబ్బంది

కోల్‌సిటీ: రానున్న వర్షాకాలంలో నీళ్లు నిలవకుండా పెద్ద కాలువల్లో పూడికతీత కార్యక్రమానికి రామగుండం నగరపాలక సంస్థ శ్రీకారం చుట్టింది. నగరపాలక కమిషనర్ సీ.హెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు గురువారం పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. స్థానిక మల్లికార్జున్‌నగర్‌లో పెద్ద మురుగునీటి కాలువలో నగరపాలక సంస్థ మినీ బ్యాక్ హో లోడర్ యంత్రంతో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. తొలగించిన పూడికను ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. వర్షాలు ప్రారంభమయ్యేలోపు నగరంలోని పెద్ద కాలువన్నింటిలో పూడిక తొలగింపు పనులు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు ఈ సందర్భంగా కమిషనర్ వివరించారు. కాలువల్లో చెత్త వేయడం ద్వారా నీరు నిలిచి వర్షాకాలంలో పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంటుందని, అధికారులు ప్రణాళిక బద్ధంగా పూడికతీత పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కాలువల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని పేర్కొన్నారు.



సుల్తానాబాద్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు



జూలపల్లిలో..



ధర్మారం: ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు



సుల్తానాబాద్‌రూరల్: కదంబాపూర్‌లో..



కమాన్‌పూర్: ఈద్గాలో ప్రార్థనలు



ఓదెల: కొలనూర్‌లో..

ఘనంగా రంజాన్ వేడుకలు

ఎలిగేడు: మండలంలోని ఎలిగేడు, ధూళికట్ట, ముప్పిరితోట, సుల్తాన్‌పూర్, లాలపల్లి, నర్సాపూర్ తోపాటు పలు గ్రామాల్లోని ముస్లింలు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎలిగేడులోని మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కమాన్‌పూర్: మండల పరిధిలో రంజాన్ ఘనంగా జరుపుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్, మడిపెల్లి గ్రామాల్లో మసీదుల్లో, ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్, వడ్కాపూర్ గ్రామాల్లో ప్రార్థనలు చేశారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మనెంట్ టౌన్‌షిప్‌లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ముత్తారం: ఓడేడ్, ముత్తారం, అడవిశ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, కేశనపల్లిలో ప్రార్థనలు చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ ఈద్గాలో అల్లా గురించి ఉపదేశం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేపించారు.

ధర్మారం: మండల కేంద్రంలోని ఈద్గా వద్ద నమాజ్ చేశారు.

ఓదెల: మండలంలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

సుల్తానాబాద్‌రూరల్: కదంబాపూర్, కనుకుల తదితర గ్రామాల్లోని దర్గాల వద్ద ప్రార్థనలు చేశారు.

రామగుండం: పట్టణంలోని ఈద్గాతో పాటు అంతర్గాం మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మహాత్మా జ్యోతిబాపూలే జయంతి



గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న అధికారులు, నాయకులు



కోల్‌సిటీ: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



మంథని: జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధు



పెద్దపల్లిరూరల్: బీసీ సంఘం ఆధ్వర్యంలో నివాళులు



రామగుండం: నివాళి అర్పిస్తున్న జెన్‌కో ఉద్యోగులు



కాల్వశ్రీరాంపూర్ అంబేద్కర్ చౌరస్తాలో..

కోల్‌సిటీ/రామగుండం/పెద్దపల్లిరూరల్/కమాన్‌పూర్/జూలపల్లి/ముత్తారం/గోదావరిఖని/కాల్వశ్రీరాంపూర్/గోదావరిఖనిటౌన్/ధర్మారం/ఓదెల/మంథని/జ్యోతినగర్/రామగిరి: జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో గురువారం జ్యోతిబాపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. జ్యోతిబాపూలే విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై రవళి

కమాన్‌పూర్: మండలంలోని పేరపల్లి గ్రామానికి చెందిన ఈర్ల వంశీ కొన్నినెలల క్రితం సెల్‌ఫోన్ అదే గ్రామంలో పోగొట్టుకున్నాడు. కాగా కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్‌తో గుర్తించి గురువారం వంశీకి కమాన్‌పూర్ ఎస్సై–2 జక్కుల రవళి సెల్‌ఫోన్ అందజేశారు.

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి..

రామగిరి: రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సెంటనరీకాలనీకి చెందిన జంగిలి ఆశ్రిత తన ఫోన్ ఎక్కడో పడిపోవడంతో సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. కాగా గురువారం బాధితురాలికి ఎస్సై కె.సందీప్‌కుమార్ ఫోన్ అందజేశారు. ఎస్సై మాట్లాడుతు ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు.

బసంత్‌నగర్‌లో..

పాలకుర్తి: బసంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహించే పోలుదాసరి సాధన పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గురువారం బసంత్‌నగర్ ఎస్సై స్వామి అందజేశారు. బుధవారం ఆసుపత్రి ఆవరణలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్న సాధన బసంత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. లోకేషన్ ఆధారంగా బసంత్‌నగర్ బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ సందవేన కొమురయ్య ఫోన్‌ను కనిపెట్టి ఎస్సై చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు.

రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర

పెద్దపల్లిరూరల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ఆరోపించారు. పూలే, అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో కులవ్యతిరేక ఉద్యమాన్ని సామాజిక న్యాయం కోసం పోరాడతామన్నారు. 3వేల ఏళ్ల కిందటి మనుస్మృతిని ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టేందుకు యత్నిస్తోందని విమర్శించారు. నాయకులు సీపెల్లి రవీందర్, కుమ్మరి నవీన్, సదయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తమ గాయకుడి అవార్డు అందుకున్న రాజలింగయ్య



సన్మానిస్తున్న అకాడమీ నిర్వాహకులు

ధర్మారం: మండల కేంద్రానికి చెందిన దేవి రాజలింగయ్య ఉత్తమ గాయకుడిగా ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికైనట్లు బిట్‌బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు ప్రకటించారు. ఉగాది పురస్కారాలు 2024 సందర్భంగా ధూంధాం వ్యవస్థాపక అధ్యక్షుడు అంతడుపుల నాగరాజు నిర్వహించిన ఈ అవార్డులకు రాజలింగయ్యను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజలింగయ్యను జానపద కళాకారులు ఇప్పలపల్లి సురేందర్, గుర్రం సత్యనారాయణ, వేణుగోపాల్‌రావు, ఆవుల ఐలయ్య అభినందించారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా తిరుపతి

ధర్మారం: మండల అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బొమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జనగామ తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం అంబేద్కర్ సంఘం సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. కాగా ఉపాధ్యక్షులుగా బాలునాయక్, సోగాల తిరుపతి, గందం మహిపాల్, దేవి లావణ్య, జెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా మద్దునాల మల్లేశం, కోశాధికారిగా జిల్లాల సతీశ్, సహాయ కార్యదర్శిగా వేల్పుల శంకర్, సోగాల వంశీ, ప్రచార కార్యదర్శిగా జవ్వాజి మధుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పూలే ఆశయ సాధనకు పాటుపడాలి



పూలమాల వేస్తున్న శ్రీనివాస్

సుల్తానాబాద్: పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జ్యోతిరావుపూలే విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ టీకే శ్రీనివాస్ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కమిటీ ఉపాధ్యక్షులు సంకెనపల్లి లక్ష్మణ్, మంద శ్రీనివాస్‌గౌడ్, చిలుక రాజేశం, ప్రధాన కార్యదర్శి న్యాతరి శ్రీనివాస్, కార్యదర్శి మంథని రమేశ్, సహాయ కార్యదర్శులు కన్నూరి ప్రభాకర్, హకీం, మేకల శ్రీకాంత్, కల్లేపల్లి దేవేందర్, మెరుగు యాదగిరి, కోశాధికారి బోయిని వినోద్, దాసోహం గోపికృష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: ఈనెల 14న యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో నిర్వహించే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలని ఆర్జీ–2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సూచించారు. గురువారం జీఎం కార్యాలయంలోని తన చాంబర్‌లో అంబేద్కర్ జయంతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలకు వచ్చే వారికి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎస్‌వోటూ జీఎం ఎస్.వెంకటేశ్వర్‌రావు, ఏరియా రక్షణ అధికారి బచ్చ రవీందర్, పర్సనల్ డీజీఎం రాజేంద్రప్రసాద్, వర్క్‌షాప్ డీజీఎం ఎర్రన్న, సివిల్ డీజీఎం ధనుంజయ, పర్సనల్ మేనేజర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్జీ–1 జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: స్థానిక కూరగాయల మార్కెట్, జీఎం కార్యాలయం వద్ద జరిపే అంబేద్కర్ జయంతి సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ సూచించారు. గురువారం జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. కూరగాయల మార్కెట్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణ, ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, డీజీఎం ఏరియా వర్క్‌షాప్ జితేందర్‌సింగ్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, సివిల్ ఎస్ఈ ప్రసాద్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

రామగిరి: సెంటనరీకాలనీ రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో 14వ తేదీన నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి విజయవంతం చేయాలని ఆర్జీ–3, ఏపీఏ ఇన్‌చార్జి జీఎం ఎస్.సుధాకర్‌రావు సూచించారు. గురువారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జయంతి వేడుకల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జయంతి నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏరియా ఇంజనీర్లు పి.ఎలీషా, సీతారామం, ఎస్‌వోటూ జీఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, ప్రాజెక్టు అధికారి ఎన్.రాధాకృష్ణ, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ లైజన్ అధికారులు జి.శ్రావణ్‌కుమార్, ఎల్.వినాయక్, ఐఈడీ, సివిల్ డీజీఎంలు చంద్రశేఖర్, పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి ఐలయ్య, ఏరియా సర్వే అధికారి జనార్దన్‌రెడ్డి, డీవైపీఎంలు గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.



మున్సిపల్ ట్రాక్టర్‌కు నంబర్ ప్లేట్ ఏది?

జ్యోతినగర్: మున్సిపల్ ఆధ్వర్యంలో నీటిని సప్లై చేసే ట్రాక్టర్ యథేచ్ఛగా నంబర్ లేకుండా నీటిని పంపిణీ చేస్తోంది. బుధవారం ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని ఓ తినుబండారాల స్టాల్‌కు నీటిని సప్లై చేస్తున్న క్రమంలో 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది. వాహనాలకు నంబర్లు లేకుండా రోడ్డుపై వెళ్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఆర్‌అండ్‌బీ అధికారులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ముల్కూరి శ్రీనివాస్

రామగిరి: మండలంలోని కల్వచర్ల నుంచి ఆదివారంపేట వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని తెలిపినా పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు ముల్కూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రోడ్డు నిర్మాణ పనుల్లో సరైన వాటర్ క్యూరింగ్ లేక ప్రజలు దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి ఇబ్బందులపై సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. సంబంధిత అధికారులను రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించినా బేఖాతరు చేస్తున్నారని ఆరోపించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా పట్టించుకోవడం లేదని, అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్లపై విజిలెన్స్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. బీజేపీ నాయకులు తీగల శ్రీధర్, దొంతుల సురేశ్, సుమన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

డి–83 కాలువకు నీరు విడుదల చేయించాలి



ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేస్తున్న రైతులు

జూలపల్లి: డి–83 ప్రధాన కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు కాపాడుకునేందుకు ఎస్ఆర్ఎస్‌పీ సాగునీటిని విడుదల చేయించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో రైతులు ధర్నా చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సాగునీరు రాకపోవడంతో రైతుల చేతికి అందివచ్చిన పంట దెబ్బతింటుందని, 500 ఎకరాలు నష్టపోయే అవకాశం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శ్రీరాంసాగర్ నుంచి సాగునీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి మరిన్ని ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతులు మల్లెత్తుల అంజియాదవ్, ఆవుల రాజు, గుంటి అశోక్, చుక్క స్వామి, మారం రాజు, తొంటి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలు త్వరలోనే బయటకొస్తాయి



మాట్లాడుతున్న నాయకులు

మంథని: కాంగ్రెస్ నాయకులు తనపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలకు దూరం చేశారని జెడ్పీ పుట్ట మధు మాట్లాడుతున్నారని, త్వరలోనే ఆయన చేసిన అవినీతి, అక్రమాలు బయటకు వస్తాయని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ శశిభూషణ్ కాచే, ఎంపీపీ కొండ శంకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు.

హత్యాయత్నం అంటూ కొత్త డ్రామాలు

కమాన్‌పూర్: తనకు ఉన్న భద్రత సిబ్బందిని కాంగ్రెస్ నాయకులు తొలగించి తనపై హత్యాయత్నం చేయడానికి పాల్పడానికి కుట్ర చేస్తున్నారంటూ జెడ్పీచైర్మన్ పుట్ట మధు కొత్త డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి హత్యా రాజకీయాలకు పాల్పడదన్నారు. సమావేశంలో ఎంపీటీసీ శెవ్వ శంకరయ్య, నాయకులు బాద్రపు శంకర్, భూంపెల్లి రాజయ్య, పిడుగు శంకర్, స్వామి, గుండా నర్సయ్య, రవి, శేఖర్ పాల్గొన్నారు.

అక్రమాల నుంచి తప్పించుకోవడానికి కొత్త నాటకం

ముత్తారం: పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేసిన అవినీతి, అక్రమాల నుంచి తప్పించుకోవడానికి తనను కాంగ్రెస్ హత్య చేస్తోందని తెరలేపిన కొత్త నాటకమని, ఇది ఎవరూ నమ్మరని ముత్తారం మాజీ జెడ్పీటీసీ, డీసీసీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆరోపించారు. గురువారం ముత్తారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. నాయకులు తూటి రఫీ, మద్దెల రాజయ్య, మల్యాల రాజయ్య, బుచ్చారావు, గాదం శ్రీనివాస్, తాటిపాముల శంకర్, కొల విజయ్, బియ్యాని శివ, లక్కం ప్రభాకర్ పాల్గొన్నారు.